- భవిష్యత్తుల జ్ఞానం నీకు ఉంది. ఈ లక్షణాలు నాలో లేని కారణంగా నేనీ విధంగా చేశాను; అని వాదించే అవకాశం లేదంటారా? అందుకనే మహావివేకవంతుడైన దైవం, తాను స్వయంగా మానవునిగా అవతరించ లేదు. రెండవ మార్గాన్ని ఆయన ఎన్నుకున్నాడు: అదే దైవప్రవక్తల మార్గం. మానవులనే ఆయన దైవ ప్రవక్తలుగా ఎన్నుకుని వారి వరకూ తన సందేశాన్ని పంపించేవాడు. వారు ఆ సందేశం ప్రకారం జీవితం గడిపి మానవులకు ఆదర్శంగా నిలిచేవారు. దేవుడు తన దైవిక శక్తులతో ఎలాంటి సమస్యనైనా సునాయాసంగా అధిగమించగలడు. కాని మనిషికి సమస్యలతో సంఘర్షించక తప్పదు. కాబట్టి మానవాళికి ఉత్తమమైన, ఆదర్శవంతమైన నమూనాగా **ఒక మనిషి మాత్రమే** ఉపయోగపడగలడు.

## దైవ ప్రవక్తల ప్రధాన సందేశం ఏమిటి?

దైవ ప్రవక్తలందరి బోధనల సారాంశం ఒక్కటే. అదేమిటంటే:

1. సర్వసృష్టికర్త అయిన దైవాన్నే ఆరాధించండి, సృష్టిరాశులను కాదు. ఏ వస్తువుకూ, ఎవరికీ, దైవ స్థాయిని కల్పించకండి. దేవుని ఉనికిని తిరస్కరించకండి. దేవునితో భాగస్వాములుగా ఎవరినీ చేర్చకండి.
2. దైవాదేశాల ప్రకారం జీవితం గడపడం కోసం దైవప్రవక్తలను అనుసరించండి.
3. మరణానంతరం మనమంతా ఈ ప్రాపంచిక జీవితంలో చేసిన ఆచరణలకు దైవానికి జవాబు చెప్పుకోవలసి ఉంది.

## మరణానంతర జీవితం ఉందా?

ఒకానొక రోజు ఈ యావత్తు ప్రపంచం అంతమైపోతుంది. ఈ లోకంలో పుట్టిన వారంతా; మొట్టమొదటి మానవుడి నుంచి చిట్టచివరన పుట్టిన మానవుని వరకు అందరూ తిరిగి బ్రతికింపబడతారు. తీర్పుదినాన వారి ఆచరణల గురించి ప్రశ్నించడం జరుగుతుంది. ప్రపంచంలో ఎవరైనా, ఎంత పెద్దహోదాలో ఉన్నవారైనా ఎవరో ఒకరికి జవాబు చెప్పుకోవాలి. ఇది జీవితంలో ఒక మౌలిక సత్యం. అదే విధంగా సర్వసృష్టికర్త అయిన దైవం, విశ్వసామ్రాజ్యానికి అధిపతి. మనం ఈ ప్రపంచంలో చేసిన పనులకు, ఆయన సమక్షంలో జవాబు చెప్పుకోవలసి ఉంది. ఒకే ఒక్క నిజదైవాన్ని విశ్వసించి ఆయన్నే ఆరాధించినవారు, ఆయన ఆజ్ఞల ప్రకారం జీవితం గడపిన వారు, ఆయన ప్రశన్నత పొంది, శాశ్వత స్వర్గాన్ని పొందుతారు. దైవాన్ని తిరస్కరించి, తమ ఇష్టానుసారంగా జీవితం గడపినవారు దైవాగ్రహానికి గురై, శాశ్వత నరకాన్ని పొందుతారు.

## తీర్పుదినం యొక్క అవసరమేమిటి?

ఈ ప్రపంచంలో ప్రతి మనిషి తనకు న్యాయం జరగాలని కోరుకుంటాడు. అన్యాయానికి, అత్యాచారానికి గురైన వారు, నేరస్తులకు కఠినమైన శిక్ష పడాలని కోరుకుంటారు. నీతిగా, నిజాయితీగా జీవితం గడపినవానికి తగిన బహుమానం లభించాలనుకుంటారు. మనం ఈ ప్రాపంచిక జీవితంలో ఎంతోమందిని చూస్తుంటాము; మోసాలు చేసి, హత్యలు, లూటీలు, అన్యాయాలు, అక్రమాలు చేసి డబ్బు సంపాదించి, విలాసవంతమైన జీవితం గడిపి చనిపోతుంటారు. మరోవైపు నీతిగా, న్యాయంగా జీవితంగడిపి, తమకు జరిగిన మోసాలకు, నష్టాలకు, కష్టాలకు న్యాయం దొరకకుండానే ప్రపంచాన్ని వీడి వెళ్ళిపోతుంటారు. మరి న్యాయాధీశుడైన దైవం తీర్పుదినం గనక పెట్టకపోతే ఇది అన్యాయం కాదా? అందుకనే మహా వివేకవంతుడు, విశ్వసామ్రాజ్యాధిపతి, న్యాయాధీశుడైన దైవం తీర్పుదినాన్ని  కూడా పెట్టాడు. తప్పకుండా అది వచ్చి తీరుతుంది.

## అల్లాహ్ ముస్లిముల దేవుడా?

చాలా మంది భావిస్తున్నట్లు అల్లాహ్ అంటే కేవలం ముస్లిముల దేవుడు ఎంతమాత్రమూ కాదు. అల్లాహ్ అనే అరబీ పదానికి పూజ్యనీయుడైన దేవుడు అని అర్థం. అరబీ మాట్లాడే యూదులు, క్రైస్తవులు కూడా దైవానికి అల్లాహ్ అనే పదాన్నే వాడుతారు.

## ఖుర్‌ఆన్ కేవలం ముస్లిముల గ్రంథమా?


దివ్యఖుర్‌ఆన్ కేవలం ముస్లిముల గ్రంథం ఎంతమాత్రమూ కాదు. ఇది సర్వ సృష్టికర్త అయిన దైవం సర్వ మానవాళి మార్గదర్శకత్వం కోసం చిట్టచివరి దైవ ప్రవక్త ముహమ్మద్‌పై(ఆయనపై దైవశాంతి కురియు గాక!) అవతరింపజేసిన అంతిమ దైవ గ్రంథం. మొత్తం దివ్యఖుర్‌ఆన్ దైవవాక్కు. ఇది ప్రవక్త ముహమ్మద్(స) రచన కాదు. ఈ గ్రంథాన్ని చదివితే చాలా స్పష్టంగా ఈ విషయం తెలిసిపోతుంది.

## దేవుడు  క్షమించని ఘోరమైన పాపం ఏది?

సత్యం తెలిసిన తరువాత కూడా క్రింది పనులకు పాల్పడిన వ్యక్తి, దైవ సమక్షంలో పశ్చాత్తాప పడకుండా, క్షమాపణ వేడుకోకుండా మరణిస్తే శాశ్వత నరకానికి గురైపోతాడు. అవి:

1. దైవానికి భాగస్వాములను నిలబెట్టడం. దేవునికి సమానులుగా ఇతరులను పూజించడం,  దైవంగా విధేయత చూపడం.
2. దైవాన్ని, చిట్టచివరి దైవ ప్రవక్త ముహమ్మద్(స)ను తిరస్కరించడం.

ఈ విషయాల్ని దేవుడు తన సందేశమైన దివ్యఖుర్‌ఆన్ ద్వారా తెలియపరిచాడు. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే నేడు కనుగొన్న ఆధునిక శాస్త్ర - సాంకేతిక విషయాలు శతాబ్దాలకు ముందే దివ్యఖుర్‌ఆన్‌లో నిరక్ష్యరాసి  అయిన చిట్టచివరి దైవ ప్రవక్త ముహమ్మద్(స) వారి ద్వారా మానవాళికి తెలియపరచడం జరిగింది. దివ్యఖుర్‌ఆన్‌లో అనేక విషయాలున్నాయి: మానవపిండాభివృద్ధి, ఖగోళశాస్త్రం, భూగర్భశాస్త్రం, వృక్షశాస్త్రం, దైనందిక జీవితానికి సంబంధించిన చట్టాలు.... ఇలా అనేక విషయాలున్నాయి. దివ్యఖుర్‌ఆన్‌లో స్వయంగా దేవుడు ఇలా అటున్నాడు: **"వారు దీనిని జాగ్రత్తగా పరిశీలించరా! ఇది దైవం తరుపునుండి కాక ఇతరుల తరుపునుంచి వచ్చి ఉన్నట్లయితే, ఇందులో అనేక తప్పులు, వైరుధ్యాలు ఉండేవి..." (దివ్యఖుర్‌ఆన్ 4:82)**



# సత్యాన్వేషణ


సంప్రదించండి
IIC
ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్
040 - 6832 7832 - Hyderabad


**మౌలిక విషయాలు**
తెలుసుకుందాం


040 - 6832 7832
Toll Free 1800 572 3000
www.discovertruepath.com
You Tube : DiscoverTruePath

ప్రియమైన పాఠకులారా! మనల్ని మన చుట్టూ ఉన్న ఈ బ్రహ్మాండమైన, సువిశాలమైన సృష్టిని ఎవరు సృష్టించారు? మనం ఈ ప్రపంచంలో ఎందుకు వచ్చాము? యాదృచ్ఛికంగా వచ్చేశామా? మన జీవితానికి ఒక లక్ష్యం అంటూ ఉందా? పుట్టడం - చనిపోవడం ఇంతేనా? చనిపోయిన తరువాత ఏమవుతుంది? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం ఇందులో ఉంది. ప్రశాంత హృదయంతో చదివి ఇందులో చెప్పబడిన విషయాలు ఆలోచించండి!

మన చుట్టూ ఉన్న సృష్టిని పరిశీలిస్తే తెలిసేదేమిటంటే; ప్రతి దానికి ఒక ఉపయోగం, ఒక లక్ష్యం అంటూ ఉంది. అవి చెట్లయినా, కొండ గుట్టలైనా. మరో వైపు మనం తయారు చేసే లేక మనం ఉపయోగించే వస్తువులైనా వాటికి కూడా ఉపయోగం ఒక లక్ష్యం అంటూ ఉంది. మన చుట్టూ ఉన్న సృష్టితాలకు - మనం ఉపయోగించే వస్తువులకు ఒక లక్ష్యం అంటూ ఉన్నప్పుడు, మన జీవితానికి లక్ష్యం అంటూ లేదా? ఉంటే దాన్ని ఎవరు తెలియపరచాలి? ఎవరు నిర్ధారించాలి? ప్రతి వస్తువుకు, దాన్ని తయారు చేసినవాడే సరియైన ఉపయోగాన్ని, దాని లక్ష్యాన్ని గురించి చెప్పగలడు. అలాగే మనల్ని మన చుట్టూ ఉన్న ఈ సువిశాలమైన సృష్టిని సృష్టించిన వాడే, మన జీవిత లక్ష్యాన్ని గురించి చెప్పగలడు.

### సృష్టికర్త ఉన్నాడా?

ఒక పదార్థం ఉనికిలోకి రావటానికి ముందు దాని అస్తిత్వం ఏర్పడటానికి ఒక కారణం ఉంటుంది. కారణము - కార్యము ఈ రెండూ వేర్వేరైనవి. తార్కిక విశ్లేషణలో ఇవి విడదీయజాలనివి. ఒక త్రిభుజానికి మూడు కోణాలున్నట్లు, బ్రహ్మచారి అంటేనే పెండ్లికానివాడు అనే వాక్యం ఎంత సత్యమో కార్యానికి కారణం ఉండటం కూడా అంతే సత్యం. అకారణంగా కార్యం సంభవించటం, కార్యము దాల్చని కారణముండటం అనేవి నిరర్థకమైనవి, ఏ తర్కానికి సరిపోనివి. కార్యము సంభవించటానికి కారణము తప్పనిసరి- కారణముంటే కార్యం తప్పక జరుగుతుంది.

సరియైన కారణం లేకుండా సంభవించిన కార్యాలు లేవు. అలాగే కారణమన్నది కార్యము తరువాత రావటం అసంబద్ధమైన విషయం. దోమ వాలటం వలన టేబుల్ పైన ఉన్న పుస్తకాలు క్రిందపడిపోవు. వేగంగా గాలి వీయటం వలన క్రింద పడిఉన్న ఇటుకలతో ఇల్లు నిర్మితం కాదు. ఇవి సరియైన కారణాలు కావు. కాబట్టి ఒక కార్యం జరగటానికి సరియైన కారణం తప్పకుండా ఉంటుంది. ఈ విశ్వం సంభవించటానికి సరియైన కారణమేమిటి లేదా ఎవరు?

**దీనికై మూడు సమాధానాలు:** 1. విశ్వం నిత్యమైనది, ఆద్యంతరహితమైనది. దీని ఉనికి ముందునుండే స్వతహాగా ఉంది, ఇక ఎన్నటికీ ఉంటుంది. 2. విశ్వం నిత్యమైనది కాదు; అది తనంతట తానుగానే శూన్యం నుండి సృష్టించుకున్నది. 3. విశ్వం నిత్యమైనది కాదు, తనంతట తానుగానే శూన్యం నుండి సృష్టించుకోలేదు. దానికంటే శ్రేష్ఠమైన వానిచే సృష్టింపబడింది.

**1. విశ్వం ఆద్యంత రహితమైనదా? :** దేవుడు లేడని వాదించే కొంత మంది నాస్తికులు "విశ్వం ఆద్యంతరహితమైనది" అని వాదిస్తారు. ఈ విశ్వానికి ఆది - అంతం అనేవే లేవు కాబట్టి ఎవరు ఈ విశ్వానికి కారకులు అనే ప్రశ్నే తలెత్తదు అని అంటారు. కాని ఈ విశ్వాన్ని గనక పరిశీలిస్తే ఇది నిరంతరం వ్యాప్తి లేదా మార్పు చెందుతుంది. పదార్థాన్ని శక్తిగా లేక శక్తిని పదార్థంగా మార్చవచ్చు గాని, శూన్యం నుండి పదార్థాన్ని సృష్టించడం అసాధ్యం. 2nd law of Thermodynamics ప్రకారం శక్తిని ఖర్చుచేసినప్పుడు లేక వాడినప్పుడు అది వాడుటకు వీలులేని స్థితికి మారుతుంది. దీని వలన విశ్వం క్రమంగా విస్తరించి క్షీణిస్తుంది. ఎందుకంటే శక్తి ఖర్చవటం వలన, విస్తరించటానికి కావల్సిన శక్తి తగ్గిపోతూ ఉంది. నిత్యత్వం గలవి క్షీణించుకుపోవు, కానీ విశ్వం క్షీణిస్తుంది. కాబట్టి ఈ విశ్వానికి ఒక ఆరంభం అంటూ తప్పకుండా ఉండాలి. ఇది ఆది - అంతం లేనిది అని అనటం తప్పు.

### 2. విశ్వం శూన్యం నుండి తనంతట తానుగానే సృష్టించుకున్నదా?

శూన్యం శూన్యాన్నే ఇవ్వగలదు కాని పదార్థాన్ని కాదు. శూన్యంలో నుండి పదార్థోత్పత్తి వైజ్ఞానికంగా అసంభవం. పదార్థం శూన్యంలో నుండి ఉత్పన్నమవటం అసాధ్యం. 1st & 2nd Law of Thermo dynamicsకి పూర్తిగా విరుద్ధం. విశ్వం తనంతట తానుగా శూన్యంలో నుండి ఉత్పత్తి గావించుకున్నది అని చెప్పేది వైజ్ఞానికంగానూ, తాత్వికంగానూ నిజంకాదు. అయినా ఇదే నిజమనే భ్రమలో కొందరు దీనిపై వ్యాసాలు వ్రాస్తున్నారు. దీని ఉదాహరణ ఎలా ఉందంటే; వేగంగా గాలి వీస్తూ, వర్షం పడుతున్నప్పుడు నేలపై ఉన్న మట్టి, ముద్దలు ముద్దలుగా మారి క్రమంగా ఇటుకలుగా మారాయి... వర్షం ఆగిపోయి ఎండకు ఎండి పోయాయి... మరలా గాలి వీచి ఇటుకలు ఒకదానిపై ఒకటి పేరుకు పోయి గోడలుగా .... మరలా కొంత కాలం తరువాత పై కప్పు కూడా స్వయంగా ఇలానే తయారయి .... ఓ అందమైన బిల్డింగు తయారయి పోయింది. అందులో తలుపులు, కిటికీలు అన్నీ ఇలానే జరిగాయా? ఆలోచించండి! స్వయంగా మన శరీరాన్ని దీని నిర్మాణాన్ని. మన చుట్టూ ఉన్న సృష్టిని పరిశీలించండి! .... నిర్మాత లేకుండానే నిర్మించ బడిందా? సృష్టికర్త లేకుండానే సృష్టించబడిందా? నియామకుడు లేకుండానే నియమబద్ధంగా నడుస్తుందా? ఆలోచించండి!!

**3. విశ్వం సృష్టించబడిందా?:** విశ్వానికి ఒక ఆరంభమైనా ఉండాలి లేక అది ఆదిసంభవుడైయుండాలి. విశ్వాన్ని పరిశీలిస్తే దీనికి ఒక ఆరంభం అంటూ ఉన్నది అని స్పష్టమవుతుంది. **"ఆరంభం"** అన్నది ఒక కార్యం కాబట్టి దానికి ఒక కారణం లేక **కారకుడు** తప్పకుండా ఉండాలి. అంటే విశ్వానికి, విశ్వం కంటే శ్రేష్ఠమైన, శక్తివంతమైన, నిత్యత్వం కలిగిన, అత్యంత జ్ఞానవంతుడు, మహా వివేకవంతుడు అయిన కర్త తప్పకుండా ఉండాలి. ఆయనే దేవుడు.

**దేవుడంటే ఎవరు?** దేవుడన్న పదాన్ని వివిధ భాషల్లో, మతాల్లో, తత్వాల్లో ఉపయోగించటం జరుగుతుంది. అయితే కొందరి దృష్టిలో తమకు అవసరంలో ఆదుకున్నవాడు దేవుడు. కొందరికి తమను కన్న తల్లిదండ్రులే దేవుళ్ళు. కొందరైతే చారిత్రకంగా ప్రసిద్ధి చెందిన వ్యక్తులను, పుణ్యపురుషులను, నాయకులనే దేవుళ్లుగా భావిస్తారు. కొందరికి ప్రకృతే దైవమయితే మరికొందరికి సమస్తమూ దైవమే.

వాస్తవానికి దేవుడన్న పదానికి సరైన అర్థం గ్రహించటం పెద్ద కష్టమేమీ కాదు. ఎవరైనా మనతో మీ అమ్మగారి పేరేమిటంటే, మనకు జన్మనిచ్చిన అమ్మ పేరు చెబుతాము. మరోవైపు మనం మదర్ థెరిస్సాను మదర్ అని పిలవవచ్చు. మాతృమూర్తి అని గౌరవంగా సంబోధించవచ్చు .... కాని మనకు జన్మనిచ్చిన అమ్మవేరు, మదర్ థెరిస్సా వేరు. మనకు ఇష్టం వచ్చిన వారిని మన అమ్మగా, తల్లిగా ఎన్నుకునే స్వేచ్ఛ మనకు లేదు. మనకు జన్మనిచ్చిన స్త్రీ మాత్రమే మనకు అమ్మ అవుతుంది. ఇదే విధంగా సమస్త విశ్వాన్నీ - మనల్ని సృష్టించినవాడే నిజదైవం. ఆయన ఒక్కడే. ఎవరైనా, ఎవరినైనా దైవంగా భావించి ఉండవచ్చు కానీ వాస్తవానికి నిజదైవం మాత్రం సమస్తాన్నీ సృష్టించినవాడే, పాలించి పోషిస్తున్నవాడే నిజదైవం. మనకు ఇష్టమైన వారిని దేవునిగా భావించినంత మాత్రాన్న అవి దైవాలు కాలేవు. అవి ఎంత గొప్పవైనా సరే, సృష్టితాలు ఎంతమాత్రమూ సృష్టికర్తకు సాటి సమానం కాలేవు.

**దేవుని లక్షణాలేమిటి?** కొన్ని ముఖ్యమైన లక్షణాలు:

1. దేవుడు ఒక్కడే.
2. ఏ అవసరమూ, ఎలాంటి బలహీనతలూ లేనివాడు.
3. ఆయనకు తల్లిదండ్రులు, భార్యాపిల్లలూ లేరు.
4. ఆయనకు పోలినవాడు ఎవడూ లేడు.

### మన జీవిత లక్ష్యం ఏమిటి?

మనల్ని ఎందుకు సృష్టించబడిందంటే దైవ విధేయత చూపటానికి, మన సృష్టికర్త ఒక్కడినే సేవించడానికి. ఆయన్ని సేవంచడమంటే, ఆరాధించడమంటే మన సమస్త జీవితాన్ని ఆయన ఆదేశాల మేరకే గడపటం. దీని ద్వారానే ఇహ-పర లోకాల సాఫల్యం సాధ్యం.

### దేవుడు మనల్ని ఆయన్నే ఎందుకు ఆరాధించమంటున్నాడు?

దైవారాధన, దేవునిపూజ, దైవ ఉపాసన అనగానే కొన్ని ప్రత్యేకమైన ఆచరణలు మనకు గుర్తుకు వస్తాయి. వాస్తవానికి దైవారాధన అంటే మన సమస్త జీవితాన్ని ఆయన ఆదేశాలమేరకు, ఆయన ఆజ్ఞల మేరకే గడపాలి. ఎందుకంటే ఆయన మన ఉనికికి కారకుడు, మన సృష్టికర్త అయిన కారణంగా మనకు ఏది లాభదాయకమో, ఏది నష్టదాయకమో ఆయనకే తెలుసు కాబట్టి. సర్వసృష్టికర్త అయిన కారణంగా సృష్టితాల గురించి సరైన, సంపూర్ణమైన జ్ఞానం ఆయనకే ఉంది కాబట్టి.

### దేవుని మార్గదర్శకత్వం మనిషికి ఎలా అందుతుంది?

దేవుని మార్గదర్శకత్వం, మానవుని వరకూ చేరాలంటే రెండే రెండు మార్గాలున్నాయి. **ఒకటి:** దేవుడు స్వయంగా మానవునిగా పుట్టి, మానవునిలా జీవితం గడిపి మానవునికి మార్గాన్ని చూపాలి. చాలా మంది ఈ భావం కారణంగానే పుణ్యపురుషులను, తమలాంటి మానవులను దేవుని అవతారాలుగా భావిస్తున్నారు. కానీ వాస్తవానికి దేవుడు మనిషిలా అవతరించడు. ఎందుకంటే దేవుడు సర్వ శక్తిమంతుడు, సర్వజ్ఞాని, సర్వ సమర్థుడు, మహావివేకవంతుడు. ఆయన గనక మనిషిలా అవతరిస్తే మనిషి ఏమని వాదిస్తాడంటే; నేను నిన్ను అనుసరించలేను ఎందుకంటే నేను బలహీనుణ్ని, నీలోని గుణాలు నాలో లేవు. కనుకనే ఇవన్నీ తప్పుడు పనులు చేశాను. నీవు సర్వ శక్తిమంతుడవు, సర్వజ్ఞానివి, భూత - వర్తమాన